క్లుప్తంగా

నిత్యావసరాల అందజేత



బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేస్తున్న శివన్నారాయణ తదితరులు

ముమ్మిడివరం: ముమ్మిడివరం మండలం అన్నంపల్లి శివారు చింతపల్లిలంకలో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పాలెపు సత్తిబాబు కుటుంబానికి ఏఎంసీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ బియ్యం, నిత్యావసరాలు, కొంతమేర నగదు గురువారం అందజేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు మట్టపర్తి సత్యనారాయణ, వైఎస్ ఎంపీపీ పాము నాగ వేణి, పాము చిట్టిబాబు, పెసింగి లక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం వెళ్లి పింఛన్ అందజేత



ఆసుపత్రిలో సత్యనారాయణకు పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ రజని

అమలాపురం టౌన్: అమలాపురం సమీపం లోని అబ్బిరెడ్డికాలనీకి చెందిన పింఛన్‌దా రుడు గుర్రం సత్యనారాయణ అనారోగ్యం తో రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమా చారం తెలుసుకున్న వలంటీర్ రజని దూరా భారాన్ని లెక్కజేయకుండా స్వయంగా రాజమహేంద్రవరం వెళ్లి సత్యనారాయణను కలిసి యోగక్షేమాలు తెలుసుకుని వేలిముద్ర తీసుకుని పింఛన్ అందజేసింది. తమకు పిం ఛన్ అందజేయడం కోసం అమలాపురం నుంచి రాజమహేంద్రవ రం వచ్చిన వలం టీర్ రజనికి సత్యనారాయణ కుటుంబస భ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా ముత్యాలమ్మ జాతర



ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ తల్లి

ఉప్పలగుప్తం: మండలంలోని సన్నవిల్లి గ్రామం లో వేంచేసి యున్న గ్రామదే వత ముత్యాలమ్మ అమ్మవారి జాతర గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, నైవేద్యాలు చెల్లిం చారు. అనంతరం తీర్థం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవా రిని దర్శించుకున్నారు.

లక్ష్మీనరసింహునికి క్షీరాభిషేకం



నరసింహస్వామి పూజల్లో పాల్గొన్న వైశ్య సంఘం నాయకులు

అమలాపురం టౌన్: లక్ష్మీనరసింహస్వామి జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక వాసవీ ఫంక్షన్ హాలులో వైశ్య ప్రతినిధులు స్వామి చిత్రపటానికి క్షీరాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. వైశ్య సంఘం నాయకుడు వరదా సూరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ వైశ్య సం ఘం ముఖ్య సలహాదారు వంకాయల కాశి, వాసవీ మాత ఉత్సవ కమిటీ చైర్మన్ నందిపాటి శ్రీనివాసరావు, వైశ్య సంఘ ప్రతినిధులు నూలు కృష్ణ, అప్పన వీరన్న, పచ్చిగోళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

హంస వాహనంపై వెంకన్న



పురవీధుల్లో సాగుతున్న స్వామివారి ఊరేగింపు

అమలాపురం రూరల్: స్థానిక బండార్లంక బిళ్లవారి వీధిలో వేంచేసి ఉన్న పద్మావతి అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామి వారికి గురువారం విశేష పూజలు, అభిషే కాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి హం స వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. బిళ్లవారి వీధి, వీరభద్రస్వామి ఆలయం, గం గరాజు వీధి, హైస్కూలు సెంటరు, ముదుగు లమ్మ ఆలయం వరకూ ఊరేగింపు సాగిం ది. శ్రీనివాస బాలమిత్ర సంఘం అధ్యక్షుడు చింతపట్ల కృష్ణ రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ హిమభారతి, బళ్ల విశ్వేశ్వరరావు, బళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

కోత యంత్రాలకు గిరాకీ

- అకాల వర్షాలతో భారీ డిమాండ్
- అద్దెలు పెంచేయడంతో అన్నదాతల గగ్గోలు



రోళ్లపాలెంలో యంత్రంతో చేస్తున్న వరి కోతలు

అమలాపురం రూరల్: అకాల వర్షాలు అన్నదాతకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వీలైనం త త్వరగా పంటను ఒబ్బిడి చేసుకోవాలని రైతులం తా నానా హైరానా పడుతున్నారు. దీంతో అందరికీ ఒకేసారి అవసరమవ్వడంతో వరి కోత యంత్రా లకు ఎక్కడలేని డిమాండ్ వచ్చి పడింది. దొరికిందే అవకాశంగా వ్యాపారులు ఆయా యంత్రాల అద్దెలు సైతం పెంచేయడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.

అమలాపురం రూరల్, అల్లవరం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తాళ్ల రేవు తదితర మండలాల్లోని అనేక గ్రామాల్లో రైతులంతా అకాల వర్షాల నేపథ్యంలో వేగంగా వరి కోతలు పూర్తి చేసుకోవాలని భావిస్తున్నారు.

అయితే పొలంలో పనిచేయడానికి కూలీలు దొరకడం కష్టమైపోతుంది. ఎక్కడైనా దొరికినా వారికి వేతనాలు ఎక్కువగా ఉండడంతో అందరి దృష్టి వరి కోత యంత్రాలపైనే పడింది. పశ్చిమ గోదావరి జిల్లాలో దాదాపు వరి కోతలు పూర్తి కావ టంతో ఆ జిల్లా నుంచి కోత యంత్రాలు మన జిల్లా లోకి వస్తున్నాయి. ఏలూరు, భీమవరం, ఆకివీడు తదితర ప్రాంతాల నుంచి వచ్చిన కోత యంత్రాలు మండలంలోని చిందాడగరువు, రోళ్లపాలెం, రెడ్డి పల్లి, సవరప్పాలెం, ఉప్పలగుప్తం, కునవరం, నడి పూడి, కిత్తనచెరువు, అల్లవరం, వన్నెచింతలపూడి, తాండవపల్లి తదితర గ్రామాల్లో వరిచేలో కోత పనులు చేస్తున్నాయి. అయితే అకాల వర్షాల కార ణంగా రైతులంతా సదరు యంత్రాల నిర్వాహకుల వద్దకు పరుగులు తీయడంతో వాటికి ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోయింది. దీంతో యంత్రాల అద్దె ల్ని పెంచేశారు.

తుఫాను వల్ల అదనపు భారం

ప్రస్తుతం ఎకరా వరి పొలంలో వరి కోత కోసం దుకు యంత్రానికి అద్దె రూ.3,000 చెల్లిస్తున్నారు. వారం క్రితం వరకూ మండలంలో రూ.2,600 నుం చి 2,700 వరకూ మాత్రమే అద్దె ఉండేది. తుఫాను వల్ల రైతుల్లో పెరిగిన ఆందోళనను నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. దీని వల్ల రైతులకు ఎకరాకు పెరిగిన అద్దె, ఇతర ఖర్చుల వల్ల రూ.వెయ్యి పైనే అదనపు ఖర్చు అవుతోంది. రోళ్ల పాలెం, చిందాడగరువు గ్రామాల రైతులు గత రెం డు రోజులుగా ఇలా అదనపు అద్దెలు చెల్లించి వరి చేల కోతలు పూర్తి చేసుకుంటున్నారు. దీనిపై ఏవో కడలి ధర్మప్రసాద్‌ను వివరణ కోరగా వరి కోత యంత్రం రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకూ ధర ఉంటుందన్నారు.

ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా రైతు సంఘాలకు 40 శాతం రాయితీపై యంత్రాలను అందిస్తుంద న్నారు. అయితే రైతులు మాత్రం వ్యక్తిగతంగా కావాలని అడుగుతున్నారని, దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాలపై సమీక్ష

- సాక్షి కథనానికి స్పందన
- కళాశాలలో ఆర్‌ఐఓ మునిస్వామి ఆకస్మిక తనిఖీ



ఇంటర్ ఫలితాలపై వైస్ ప్రిన్సిపాల్ చిత్రతో సమీక్షిస్తున్న ఆర్‌ఐఓ మునిస్వామి

యానాం: యానాం ఎస్‌టీపీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల దుస్థితిపై ఈ నెల 1న ఏటికేడు దిగ్గజారుడు≈ అనే శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఆర్‌ఐఓ మునిస్వామి స్పందించారు. గురువారం ఆయన కళా శాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డుల్ని పరిశీలిం చారు. వైస్ ప్రిన్సిపల్ చిత్ర, అధ్యాపకులతో సమావే శాన్ని నిర్వహించి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ఫలితాల్లో కళాశాల ఏటికేడు ఎందుకు వెనుకబడిపోతుందో వివ రణ అడిగారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రథమ సం వత్సరం 6 శాతం, ద్వితీయ సంవత్సరం 32 శాతం ఉత్తీర్ణులు కావడంపై ఆయన మండిపడ్డారు. ఆర్ట్స్ సబ్జెక్టులైన సివిక్స్ వంటి సబ్జెక్టుల్లో రెండు, మూడు మార్కులు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. దీనికి వైస్ ప్రిన్సిపల్ చిత్ర వివరణ ఇస్తూ విద్యార్థుల హాజరు లేకపోవడం తదితర విషయాలను వెల్లడిం చారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి మెరుగైన ఫలి తాల సాధనకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తామ న్నారు. ఫెయిలైన విద్యార్థుల కోసం ప్రత్యేక తర గతులు ఏర్పాటుచేయాలని, సబ్జెక్టుల్లో విద్యార్థుల సం దేహాలు నివృత్తి చేయడానికి అధ్యాపకులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో బోడపాటి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో నూతన అసెంబ్లీ పనులు



పుదుచ్చేరి కొత్త అసెంబ్లీ నమూనా

యానాం: అధునాతన వసతులతో పుదుచ్చేరి నూతన అసెంబ్లీ పనులు త్వరలో ప్రారంభమవు తాయని సీఎం రంగసామి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుదుచ్చేరి వైట్ టౌన్ వద్ద ఉన్న ప్రస్తుత అసెంబ్లీ భవనం 87,120 చదరపు అడుగుల్లో ఉందని, దీనిని 1820లో ఫ్రెంచి ప్రభుత్వం ఆసుపత్రిగా ఉపయోగించేవారన్నారు. 1959 నుంచి పుదుచ్చేరి అసెంబ్లీ కాంప్లెక్స్‌గా చేశా రన్నారు. కొత్త అసెంబ్లీ 15 ఎకరాల విస్తీర్ణంలో రూ.420 కోట్లతో చేపట్టే నిర్మాణ పనులకు త్వరలో శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఈ నూతన అసెంబ్లీ కాంప్లెక్స్‌లో అసెంబ్లీతో పాటు చీఫ్ సెక్ర టేరియట్ నిర్మాణం ఉంటుందన్నారు.

రైతులు అధైర్యపడొద్దు.. ప్రతి గింజా కొంటాం

ఇన్‌చార్జ్ ఆర్డీఓ జె.సీతారామారావు



చొల్లంగిలో వర్షాలకు తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఆర్డీఓ సీతారామారావు

తాళ్లరేవు: రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం ప్రతి గింజా కొంటామని, రైతులు అధైర్యపడొద్దని ఇన్ చార్జ్ ఆర్డీఓ జె.సీతారామారావు అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ముంపు నీటిబారిన పడిన పం టపొలాలను గురువారం ఆయన స్వయంగా పరిశీ లించి రైతులకు పలు సూచనలు చేశారు. చొల్లంగి గ్రామంలో పర్యటించి ధాన్యం నమూనాలను పరిశీ లించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల నేప థ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి పంట నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్ట నివా రణకు సంబంధించి అన్ని సలహాలు, సూచనలు రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని వ్యవ సాయ శాఖ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న ధాన్యాన్ని తప్పనిసరిగా కొనుగోలు చేస్తామని, దీనికి రైతు భరోసా కేం ద్రాలు వినియోగించుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు గోనెసంచులు అందించను న్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్.పోతురాజు, ఎంపీడీఓ ఎం.అనుపమ, ఆర్డీఓ కార్యాలయ పరిపాలనాధికారి వరహాలయ్య, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



వాసవీ కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

తాళ్లరేవు: తాళ్లరేవులో ఐదు రోజుల పాటు నిర్వ హించిన వాసవీ కన్యకాపరమేశ్వరీ ప్రతిష్ఠా యజ్ఞ మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. స్థానిక ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మించిన ఆల యంలో ఉదయం 7.10 గంటలకు వాసవీ కన్యకా పరమేశ్వరి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్ఠించారు. చివరిరోజున స్వస్తివాచకం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, త్రిషవణ స్నానం, రత్నన్యాసం, యంత్రస్థాపన, గోదర్శనం తదితర పూజలు నిర్వ హించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం భారీ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ జెడ్పీ చైర్మన్ దున్నా జనార్దనరావు తదిత రులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారులు సహకరించాలి



ప్లాస్టిక్ నిషేధంపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ ద్విజ్‌గోయల్

యానాం: పట్టణంలో ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపా రులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సి పల్ కార్యాలయంలో బ్రాందీ షాపులు, రెస్టారెంట్ల యజమానులతో పాటు తోపుడుబండ్ల వ్యాపారు లతో ప్లాస్టిక్ నిషేధంపై సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్లాస్టిక్ కవర్లు వాడే వ్యాపారులపై జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అయితే యానాం వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధానికి జూన్ 5 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై రూపొందించిన కరప త్రాన్ని మున్సిపల్ కమిషనర్ గోయల్ ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మేడిశెట్టి రామలింగమూర్తి, వ్యాపారులు గాజుల బ్రహ్మానం దం(బాబి), నల్లం నాగబాబు, గోపాలకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహ జయంతి



కల్యాణ వేదిక వద్ద షెడ్డులో మహాశాంతి హోమం వద్దకు గరుడముడితో వచ్చిన స్వాములు

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానంలో గురు వారం నృసింహ జయంతి ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. నృసింహజయంతి పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో స్వాముల దీక్షా విరమణను ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యాన స్థానా చార్య వింజమూరి రామరంగాచార్యులు పర్యవేక్ష ణలో వేదపండితుడు చింతా వేంకటశాస్త్రి, అర్చ కులు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభి షేకం చేయించారు. ఏప్రిల్ 7, 8 తేదీల్లో 27 రోజుల స్వామివారి దీక్ష చేపట్టిన స్వాములు, నృ సింహజయంతి రోజున దీక్షా విరమణ చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారా యణ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన పథకంలో స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

'ఫ్యామిలీ డాక్టర్'తో మెరుగైన వైద్యం

మామిడికుదురు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన ×ఫ్యామిలీ డాక్టర్≈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కేజే ప్రశాంత్ పేర్కొ న్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గురువారం పెదపట్నంలంక గిడుగువారి పాలెంలో జరిగింది. దీనిలో భాగంగా స్థానికులకు పలు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. దీర్ఘకాలిక వ్యాధు లతో బాధపడుతున్న రోగుల ఇంటికి వెళ్లి వైద్య పరీ క్షలు చేశారు. ఉచిత వైద్య సేవల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ప్రజలకు చేరువ చేసిందన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌వీ కె.నిర్మల కుమారి, హెల్త్ అసిస్టెంట్ కె.సూర్యనారాయణ, ఏఎన్ఎం పి.నాగమణి, ఎంఎల్‌హెచ్‌పీలు పి.నాగదుర్గ, ఎస్.డోర్‌కాస్, ఆశ కార్యకర్తలు ఎస్. పద్మ, పీఎస్‌డీ లక్ష్మి, వి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ గంగా భవానీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోలా గంగాభవానీ

ముమ్మిడివరం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధి కారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచే యాలని ఎంపీపీ కోలా గంగాభవానీ పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురు వారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ విభాగాల ప్రగతిని వివ రించారు. గృహనిర్మాణ శాఖ ఏఈ రామకృష్ణ మట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీ పేరుతో 14 లేఅవుట్లు వేశామని, వాటిలో మొదటి విడతగా 347 ఇళ్లు మంజూరు కాగా 222 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. సీహెచ్ గున్నే పల్లిలో జగనన్న లేఅవుట్‌కి వెళ్లే మార్గంలో రహదారి ఏర్పాటు చేయకపోవడం వల్ల లబ్ధిదా రులు ఇళ్లు నిర్మించుకోలేక పోతున్నారని ఎంపీటీసీ సభ్యురాలు గోలకోటి వీరహను పద్మజ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అయినాపురం ఎంపీటీసీ సభ్యుడు మట్టపర్తి సురేష్ మాట్లాడుతూ లబ్ధిదా రులు ఇళ్లు నిర్మించుకునేందుకు అనువుగా లేని భూములు ఎందుకు కొనుగోలు చేశారని అధికారు లపై అసహనం వ్యక్తం చేశారు. అయినాపురం ఎం పీటీసీ సభ్యుడు, వైస్ ఎంపీపీ మట్టపర్తి సురేష్ మాట్లాడుతూ మండలంలో పలు పాఠశాలల స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయని, వెంటనే ఆక్రమణలు తొలగించాలన్నారు. పాఠశాల భవన నిర్మాణాలకు స్థలాలిచ్చిన దాతల పేర్లను ఆయా పాఠశాల భవనాలపై వేయాలని సూచించారు. పం చాయతీరాజ్ జేఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండ లంలో నాబార్డు నిధులు రూ.2.23 కోట్లు మంజూ రయ్యాయని ఆ నిధులతో ఆరు రహదారుల మర మ్మతులు చేపడతామన్నారు. ఏఎంసీ చైర్మన్ కుడి పూడి శివన్నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం వదిలేసిన రూ.80 వేల కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి రావడంతో పాటు కరోనా వల్ల ఆదాయ వనరులు దెబ్బతిన్నాయన్నారు. అంతటి విపత్కర పరిస్థితుల్లోను ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని సంక్షేమ పథకాలు కొనసాగించిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సమావేశం లో ఎంపీడీఓ ఏఎస్ శ్రీనివాస్, జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు, వైస్ ఎంపీపీ పాము నాగమణి, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

అమలాపురం టౌన్: స్థానిక హౌసింగ్ బోర్డు కాల నీలో నియోజకవర్గ టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు, విశ్వ బ్రాహ్మణ యువత ప్రతినిధి కోడూరి చిదం బరాచారి అధ్యక్షతన విశ్వ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం గురువారం సాయంత్రం జరిగింది. రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ చైర్మన్ సిం హాద్రి కనకాచారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ, స్వర్ణకార సంఘాల జిల్లా నేతలు తాతాబత్తుల అప్పలాచారి, చేబ్రోలు చంద్రశేఖర్, ఆవుపాటి వేణుగోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తదిత రులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ఆత్రేయపురం: పురాణ ప్రసిద్ధి చెందిన ర్యాలి జగ న్మోహినీ కేశవస్వామి ఆలయ అభివృద్ధికి రావులపా లెంకు చెందిన మల్లిడి వెంకటరెడ్డి, మంగాయమ్మ దంపతులు రూ.10,116 విరాళం అందించినట్లు ఆలయ ఈఓ బి.కృష్ణచైతన్య తెలిపారు. దాతకు ఆలయ అర్చకులు స్వామి చిత్రపటం అందజేశారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ పంపిణీ

అంబాజీపేట: అనారోగ్య కారణంగా గత కొద్ది రోజులుగా కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసుపల్లి శివారు బొక్కేవారిపేటకు చెందిన బొక్కే అనంతలక్ష్మి వద్దకు వలంటీర్ గంటి రామకృష్ణ వెళ్లి వృద్ధాప్య పింఛన్ గురువారం పం పిణీ చేశారు. ప్రతి నెలా లబ్ధిదారులకు పింఛన్ అం దించాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అనంతలక్ష్మి చికిత్స పొందుతున్నారని తెలుసుకుని రామకృష్ణ ఆస్పత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ అందజే శారు. సర్పంచ్ మట్టపర్తి నాగరాజు, ఎంపీటీసీ పిల్లి సత్యవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు అభినంద నలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రావులపాలెం: మండలంలోని ఊబలంక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద 33 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ గురువారం తెలిపారు. ఊబలంక, రావులపాలెం లోని అంకాలమ్మగుడి ఏరియా, కొత్తపేట రోడ్డు ఏరియాలకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగ దారులు సహకరించాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రావులపాలెం: స్థానిక కనకదుర్గా లారీ ట్రాన్స్ పోర్టు అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురు వారం ఎన్నుకున్నట్టు నూతన అధ్యక్షుడు కానూరి పోసిబాబు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా నం దం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా చేకూరి వెం కటరామరాజు, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, సెక్రటరీగా కాకుమళ్ళ సత్తిబాబు, జాయింట్ సెక్రటరీగా చప్పిడి ప్రసాద్, ట్రెజరర్‌గా పెద్దమళ్ల కృష్ణ, కార్యవర్గం సభ్యులుగా చాలాకా వెంకన్న, కొట్టు రవిబాబు, జంపన వెంకన్నబాబు, నిమ్మకాయల రామకృష్ణ, నాగేశ్వరరావులను ఎన్నుకున్నామన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి



మంత్రి విశ్వరూప్‌కు పూలమొక్కను అందజేస్తున్న ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్

ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్‌కు సూచించిన మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయడంతో పాటు దళితుల సమ స్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్‌కు రాష్ట్ర రవాణా శాఖ మం త్రి పినిపే విశ్వరూప్ సూచించారు.

ఏపీ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన ఇటీవల జిల్లా వైఎ స్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు చేప ట్టారు. ఆయన మంత్రి విశ్వరూప్‌ను భట్నవిల్లిలోని మంత్రి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అం దజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భం గా శ్రీధర్‌ను దుశ్శాలువాతో మంత్రి సత్కరిం చారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్‌లు శ్రీధర్‌కు అభినందనలు తెలియజే శారు. కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవ లప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, కొల్లి శ్యామ్, విజయ్ శేఖర్, కప్పల జయ రాజు, రొట్టె దావీదు తదితరులు పాల్గొన్నారు.

ఆకాశంలో మబ్బులు.. రైతుల గుండెల్లో గుబులు



ఉప్పలగుప్తం: గత కొన్నిరోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటను కాపాడుకో వడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. మండలంలో 50 శాతానికి పైగా కోతలు ముగిసినా చాలా చోట్ల ఇప్పటికీ పంట పనలపైనే ఉండిపోయింది. ఇలాంటి సమయంలో ఎండ కాస్తూనే హఠాత్తుగా వర్షాలు పడుతుండడంతో రైతులంతా ఆందోళనకు గురవుతున్నారు. ఆకాశంలో మబ్బులు కనిపిస్తే చాలు రైతులు ఇదిగో ఇలా తమ పంటను కాపాడుకోవడానికి నానా హైరానా పడుతున్నారు. గురువారం హడా వుడిగా పనలను కూలీలతో ఒడ్డుకు చేర్చుతున్న దృశ్యం కూనవరంలో గురువారం 'సాక్షి' కెమెరాకు చిక్కింది.

బాలబాలాజీకి పలువురి విరాళాలు



నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం అందజేస్తున్న భక్తులు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామికి గురువారం పలువురు దాతలు విరాళాలు, ఆహార సామగ్రి అందించారు. ముమ్మిడివరం మండలం చినకొత్తలంకకు చెందిన కముజు సురేష్‌కుమార్, మహేశ్వరరావు, దివ్యశ్రీజ్యోతి స్వామి వారి నిత్యాన్న దానం ట్రస్టుకు రూ.10 వేల విరాళం అందించారు. గుడివాడకు చెందిన కర్రి హేమంత్‌కుమార్, వారి కుటుంబ సభ్యులు 200 కిలోల శనగపప్పు అందిం చారు. యానాంకు చెందిన పినిశెట్టి సత్యనారాయణ, కుటుంబ సభ్యులు నిత్యానదానానికి రూ.286 కిలోల బియ్యం విరాళంగా ఇచ్చారు. దాతలకు ఆలయ ఈఓ డి.శ్రీరామవరప్రసాదరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామి వారి చిత్రపటాలతో పాటు ప్రసాదాలను అందించారు. వారికి స్వామి వారి ఆశీ స్సులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ధర్మక ర్తలు కొమ్ముల సూరిబాబు, చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీను, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.